# తెలుగు

## అభ్యసన ఫలితాల సాధన
## మాదిరి పరీక్షాంశాలు

### తరగతి - 3

తెలంగాణ ప్రభుత్వము

తెలుగు

మూడవ తరగతి



3

తెలుగు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ

SCERT, TELANGANA

# తెలుగు

## 3వ తరగతి

## అభ్యసన ఫలితాల సాధన - మాదిరి పరీక్షాంశాలు

SCERT, TELANGANA

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ

Downloaded from www.tsupdate.in

# ముందుమాట

పాఠశాల విద్య పూర్తయ్యే సమయానికి విద్యార్థులందరూ నిర్దేశించిన అభ్యసన ఫలితాలను సాధించారని నిర్ధారించుకోవడం నాణ్యమైన విద్యను తెలుపుతుంది. నాణ్యమైన విద్యను సాధించుటకు వీలుగా ప్రభుత్వం వ్యూహాలు మరియు కార్యాచరణ ప్రణాళిక ద్వారా విద్యార్థుల తరగతి వారి, విషయ వారి అభ్యసన ఫలితాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయం.

జాతీయస్థాయిలో మన స్థాయిని మెరుగుపరుచుకునేందుకు ప్రభావవంతమైన బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించవలసిఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని నిర్దేశించిన సామర్థ్యాలను మరియు అభ్యసన ఫలితాలను సాధించుటలో ఉపాధ్యాయులకు సహకరించేందుకు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాలలో వివిధ సబ్జెక్టులకు చెందిన ప్రశ్నల నిధులను రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ రూపొందించింది. అభ్యసన ఫలితాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం, వాటి ఆధారంగా రూపొందించిన మాదిరి ప్రశ్నల సహాయంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధించేలా వారి బోధనా వ్యూహాలను అవసరాలకనుగుణంగా సమన్వయం చేసుకోవాలి. ఈ విధానాలు ఉపాధ్యాయులకు ఉపయోగపడడంతోపాటు విద్యార్థుల అవసరాలను ప్రభావవంతంగా తీర్చడానికి అవసరమైన విధానాలను అవలంబించుటలో సాధికారతను కల్పిస్తాయి.

విద్యలో నిరంతర అభివృద్ధికి చూపే నిబద్ధతతను ఇలాంటి ప్రయత్నాలు నాణ్యమైన అభ్యసన వృద్ధితో పాటు విద్యార్థుల ఫలితాలను మెరుగుపరుస్తాయి.

విద్యాసంస్థలు మరియు క్షేత్రస్థాయి భాగస్వాములందరి అంకితభావంతో కూడిన సహకారంతో మంచిఫలితాలను చేరుకోవడం సాధ్యమవుతుంది. ఆశించిన ఫలితాలను సాధించడంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ప్రశ్నల నిధులను రూపొందించుటకు అవిశ్రాంతంగా కృషిచేసిన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ (ఎస్.సి.ఆర్.టి.) ఫాకల్టీ మరియు రూపకర్తలను నేను అభినందిస్తున్నాను.

రాష్ట్ర విద్యా స్థాయిని మెరుగుపరచడంలో దృఢసంకల్పంతో నిరంతర మార్గదర్శనం, సహకారాన్ని అందజేస్తున్న ముఖ్యకార్యదర్శి, విద్యాశాఖ, కమీషనర్, పాఠశాల విద్యాశాఖ మరియు రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్షాగార్లకు కృతజ్ఞతలు.

సంచాలకులు

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

# జాతీయ సాధన సర్వే – మార్గదర్శకాలు

విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేసేందుకు సామర్థ్యాధారిత మదింపును జాతీయస్థాయిలో 3,6 మరియు 9 తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ మరియు కేంద్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జాతీయ సాధన సర్వే నిర్వహించడం జరుగుతుంది. జాతీయ సాధన సర్వే (NAS) పాఠశాల/విద్యార్థి వ్యక్తిగత స్థాయిలను తెలియజేయదు.

జాతీయ సాధన సర్వే 3, 6 తరగతులకు సంబంధించి భాష, గణితం మరియు పరిసరాల విజ్ఞానంలో, 9వ తరగతికి సంబంధించి ఆధునిక భారతీయ భాష, గణితం, విజ్ఞాన శాస్త్రం మరియు సాంఘిక శాస్త్రాలలో నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుంది. "జాతీయ సాధన సర్వే – వ్యూహాలు మరియు కార్యాచరణ ప్రణాళిక" అనేది అభ్యసన ఫలితాలు మరియు ప్రశ్నల సరళి పై అవగాహనా కార్యక్రమం. కావున విద్యార్థులు ఆయా తరగతుల మరియు సబ్జెక్టుల అభ్యసన స్థాయిలు సాధించేలా చూడాలి.

**ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు**

- ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం విద్యార్థులు సబ్జెక్టు మరియు తరగతి వారి అభ్యసన ఫలితాలను సాధించడం అని గుర్తించాలి.
- ప్రతి యూనిట్ కు సంబంధించిన అభ్యసన ఫలితాలను గుర్తించాలి.
- అభ్యసన ఫలితాలను సాధించేలా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి. విద్యార్థులు తరగతిగది ప్రక్రియలో ప్రశ్నించేలా, కృత్యాలు నిర్వహించేలా, ప్రతిస్పందించేలా అభ్యసన ప్రక్రియలో పూర్తిస్థాయిలో పాల్గొనేలా చూడాలి.
- బోధనలో పరస్పర ప్రతిచర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- తరగతిగది పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా వ్యూహాలను రూపొందించుకోవాలి.
- రెగ్యులర్ పీరియడ్‌లో బోధించిన పాఠ్యాంశాలకు చెందిన అభ్యసన ఫలితాలపై మరియు ప్రత్యేక పీరియడ్‌లో ఏదైనా ఒక అభ్యసన ఫలితంపై దృష్టి పెట్టాలి.
- అభ్యసన ఫలితాలకు సంబంధించిన ప్రశ్నల సరళిని గుర్తించి వాటికి అనుగుణంగా విద్యార్థులు సాధన చేసేలా చూడాలి.
- మాదిరి పరీక్షల నిర్వహణ అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయులు జవాబులను గురించి చర్చించాలి. తరగతి గదిలో చర్చించిన అభ్యసన ఫలితాల వివరాలకు సంబంధించిన రికార్డులను నిర్వహించాలి.

**ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శకాలు**

- పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు పరచాలి.
- ప్రతిరోజు కనీసం ఒక ప్రత్యేక పీరియడ్‌ను కేటాయించి ఆ ప్రత్యేక పీరియడ్‌లో ఒక సబ్జెక్టుకు చెందిన ఏదేని ఒక అభ్యసన ఫలితంపై అభ్యాసం జరిగేలా చూడాలి. ఈ విధంగా ఒక వారంలో అన్ని సబ్జెక్టులు కవర్ అయ్యేలా చూడాలి.



SCERT, TELANGANA

Downloaded from www.tsupdate.in

## విషయసూచిక

**పేజి నెం.**

**అభ్యసన ఫలితం కోడ్ 304**: అంశాలలోని మౌలిక భావనలు, వివరాలు, క్రమాలను గుర్తిస్తూ నిర్ధారణ చేయగలడంతో పాటు అవగాహనతో చదువగలుగుతారు.


| | | |
|---|---|---|
| 1. | వ్యాసం (సమ్మక్క – సారలమ్మ) | 3 |
| 2. | కథ (రాము – టామీ) | 4 |
| 3. | సంభాషణ (పోస్టర్‌ల మీద) | 5 |
| 4. | చిత్రకథ (కుందేలు–కోతి) | 6 |
| 5. | వ్యాసం (బొడ్డెమ్మ) | 8 |
| 6. | కథ (అడవిని కాపాడుకుందాం) | 9 |
| 7. | సంభాషణ (సింహం – కుందేలు) | 10 |
| 8. | చిత్రకథ (పిట్టపిల్ల) | 11 |
| 9. | వ్యాసం (ఒలింపిక్ క్రీడలు) | 13 |
| 10. | చిత్రకథ (ఆలోచన) | 14 |
| 11. | వ్యాసం (తెలంగాణ రాష్ట్రం) | 16 |
| 12. | కథ (మొక్కలు నాటుదాం) | 17 |


**అభ్యసన ఫలితం కోడ్ 312**: తరగతి గది గోడలపై ప్రదర్శించబడిన అంశాలను చదవగలుగుతారు. పద్యాలు, పోస్టర్‌లు, చార్టులు మొదలగునవి)


| | | |
|---|---|---|
| 13. | పోస్టర్ – 1 (ఏప్రిల్ 2024 క్యాలెండర్) | 18 |
| 14. | పట్టిక (పండుగలు) | 19 |
| 15. | చిత్రం (దుకాణం) | 20 |
| 16. | పోస్టర్ – 2 (ఎగ్జిబిషన్) | 21 |
| 17. | పద్యం | 22 |
| 18. | పోస్టర్ – 3 (వేసవికాలం – శిక్షణా శిబిరం) | 23 |
| 19. | గేయం (గులాబి పువ్వు) | 24 |
| 20. | చిత్రం (బోనాల పండుగ) | 25 |


SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**అభ్యసన ఫలితం కోడ్ 304**: అంశాలలోని మౌలిక భావనలు, వివరాలు, క్రమాలను గుర్తిస్తూ నిర్ధారణ చేయగలగడంతోపాటు అవగాహనతో చదువగలుగుతారు.

1. **కింద ఇచ్చిన పేరాను చదువండి.**

సమ్మక్క సారలమ్మ జాతర అనేది మేడారంలో జరిగే గిరిజన జాతర. మేడారం గ్రామం ములుగు జిల్లా, తాడ్వాయి మండలంలో ఉంది. ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందింది. భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే జాతర ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. సమ్మక్క సారలమ్మ జాతర ఎన్ని ఏండ్ల కు ఒకసారి జరుగుతుంది ?
   ఎ) 2 ఏండ్లకు బి) 4 ఏండ్లకు
   సి) 6 ఏండ్లకు డి) 3 ఏండ్లకు
2. సమ్మక్క సారలమ్మ జాతర ఏ జిల్లాలో జరుగుతుంది ?
   ఎ) ఖమ్మం బి) భద్రాద్రి కొత్తగూడెం
   సి) ములుగు డి) మహబూబాబాద్
3. అతి పెద్ద గిరిజన జాతర. '–' గీత గీసిన పదానికి వ్యతిరేక పదం.
   ఎ) లావు బి) పొట్టి సి) చిన్న డి) పొడుగు
4. వివిధ రాష్ట్రాల నుండి ఈ జాతరకు ఎంత మంది హాజరు అవుతారని అంచనా?
   ఎ) 10 లక్షల మందికి పైగా బి) 10 వేల మందికి పైగా
   సి) 1000 మందికి పైగా డి) 10 కోట్ల మందికి పైగా
5. కుంభ మేళా ఏ దేశంలో జరుగుతుంది ?
   ఎ) పాకిస్తాన్ బి) భారతదేశం సి) నేపాల్ డి) శ్రీలంక

**సమాధానాలు**

1. ఎ 2. సి 3. సి 4. డి 5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**2. కింద ఇచ్చిన కథను చదవండి.**

## రాము – టామీ

రాముకు జంతువులంటే చాలా ఇష్టం. ఇంట్లో కుక్క పిల్లను పెంచుకునేవాడు. దాని పేరు టామీ. టామీ పనులన్నీ తనే చేసేవాడు. బడి నుంచి రాగానే టామీని తీసుకొని బయటకు పోయేవాడు. రాము స్నేహితులందరూ టామీ తో ఆడుకునేవారు. ఒకరోజు రాత్రి ఒక దొంగ రాము వాళ్ళ ఇంట్లోకి దూర బోయాడు. ఇది గమనించిన టామీ గట్టిగా అరిచింది. ఆ అరుపులకు ఇంట్లో వాళ్ళందరూ నిద్రలేచారు. దొంగ భయపడి పారిపోయాడు. అందరూ టామీని అభినందించారు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. రాముకు ఇష్టమైనవి ఏవి?
   ఎ) పక్షులు  బి) జంతువులు  సి) మొక్కలు  డి) కీటకాలు
2. రాము వాళ్ళ కుక్క పేరు ఏమిటి ?
   ఎ) టామీ  బి) గోలీ  సి) బ్రౌని  డి) బ్రూసి
3. టామీ ఎందుకు అరిచింది?
   ఎ) స్నేహితుడిని చూసి  బి) కుక్కను చూసి  సి) దొంగను చూసి  డి) ఆకలి వేసి
4. కుక్క అరిస్తే దొంగ ఎందుకు పారిపోయాడు ?
   ఎ) భయపడి  బి) తొందరపడి  సి) అందరూ అరిచారని  డి) రాము చూశాడని
5. అందరు టామీని అభినందించడానికి కారణం
   ఎ) అది అందరితో కలుపుగోలుగా ఉంటుంది  బి) సమయానికి నిద్రపోతుంది
   సి) అల్లరి చేయదు  డి) దొంగబారి నుండి కాపాడినందుకు

**సమాధానాలు**

1. బి  2. ఎ  3. సి  4. ఎ  5. డి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**3. కింద ఇచ్చిన సంభాషణను చదవండి.**

నర్మద: పిల్లలూ ఏం మాట్లాడుకుంటున్నారు?
శైలజ: అక్కా! ఊరంతా గోడలపై పెద్ద పెద్ద కాగితాలు అతికించారు. దాని గురించి మాట్లాడుకుంటున్నాం.
నర్మద: నేను కూడా చూశాను దాన్ని కాగితం అనకూడదు, పోస్టరు అనాలి.
రాధ: దాన్ని ఎవరు అక్కడ అతికించారు?
నర్మద: విద్యుత్ శాఖ వారు. ఇటువంటి పోస్టర్లు ఇంకా ఏమైనా మీరు చూశారా!
అనిరుధ్: సినిమా పోస్టర్ చూశాను అక్కా!
కవిత: చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మన ఊర్లో పోస్టరు అతికించారు.
లక్ష్మి: ఈ పోస్టర్లు ఎందుకు అతికిస్తారు అక్కా?
నర్మద: సమాచారం అందరికీ తెలుపడం కోసం జనం ఎక్కువగా తిరిగే చోట పోస్టర్లను అతికిస్తారు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. గోడలపై అతికించే కాగితాలను ఏమంటారు ?
   ఎ) పోస్టర్    బి) గోడ కాగితం    సి) సినిమా పత్రిక    డి) వార్తా పత్రిక
2. పై సంభాషణలో అక్క ఎవరు ?
   ఎ) శైలజ    బి)లక్ష్మి    సి) కవిత    డి) నర్మద
3. పోస్టర్లు ఎందుకు వేస్తారు ?
   ఎ) సమాచారం ఇవ్వడానికి బి) ఆలోచించడానికి    సి) అలంకరించడానికి    డి) విషయ సేకరణకు
4. పోస్టర్లు జనం ఎక్కువగా తిరిగేచోట ఎందుకు అతికిస్తారు ?
   ఎ) చిరిగిపోకుండా    బి) ఎవరూ చూడకూడదని
   సి) అందరికీ తెలుస్తుందని    డి) కొందరే చదువాలని
5. విద్యుత్‌ను నిత్య జీవితంలో ఏమని పిలుస్తున్నాము?
   ఎ) దీపము    బి) కరెంటు    సి) బ్యాటరీ    డి) వెలుతురు

**సమాధానాలు**


1. ఎ    2. డి    3. ఎ    4. సి    5. బి

SCERT, TELANGANA




Downloaded from www.tsupdate.in


**4.** కింద ఇచ్చిన చిత్రాలు చూడండి. చిత్రం కింద ఇచ్చిన వాక్యాలు చదవండి.





ఒక కుందేలు, కోతి సోపతి ఉండేవి.





ఒక రోజు కుందేలు బావిలో పడింది.





అది కోతి చూసింది.




కోతి ఊడను పట్టుకొని ఊగులాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకున్నది.






Downloaded from www.tsupdate.in

**పై చిత్ర కథ ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

1. కుందేలుకు ఎవరితో సోపతి ఉండేది ?

ఎ) కుక్క　　బి) నక్క　　సి) కోతి　　డి) గుర్రం

2. కుందేలు ఎక్కడ పడిపోయింది ?

ఎ) బాయిలో　　బి) రాయిపై　　సి) చెట్టుకొమ్మపై　　డి) నేలపై

3) కోతి ఏ చెట్టు ఊడలను పట్టుకుని ఊగులాడింది?

ఎ) రావి చెట్టు　　బి) వేప చెట్టు　　సి) మర్రి చెట్టు　　డి) తాటిచెట్టు

4) కుందేలు పైకి రావడానికి ఆధారమైనది ఏది ?

ఎ) చెట్టు వేరు　　బి) కోతి తోక　　సి) చెట్టుకొమ్మ　　డి) కోతి చెయ్యి

5) ఈ కథలోని నీతి ఏమిటి?

ఎ) తన శాంతమె తనకు రక్ష　　బి) ఆపదలో ఆదుకునే ఒక మిత్రుడు ఉండాలి.

సి) కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు.　　డి) తన కోపమే తన శత్రువు

**సమాధానాలు**

1. సి　　2. ఎ　　3. సి　　4. బి　　5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**5. కింద ఇచ్చిన పేరాను చదవండి.**

బొడ్డెమ్మ ఆడపిల్లల పండుగ. కన్నెపిల్లలు, బాలికలు తమ పెండ్లి ఘనంగా, మంచిగా జరగాలని ఎంతో సంబురంగ జరుపుకుంటారు. ఈ పండుగ భాద్రపద బహుళ అమావాస్యకు ముందు ప్రారంభమవుతుంది. 9 రోజులు ఆడి పాడి అమావాస్యకు ముందే బొడ్డెమ్మలను నిమజ్జనం చేస్తారు. పుట్టమన్నుతో గద్దెను చేసి, ముగ్గులు పెట్టి దానిలో 'వెంపలి చెట్టు' ను పెడుతారు. అక్కడే గౌరమ్మను పెట్టి పూలతో అలంకరించి ఆడుకుంటారు. ఇది బంజారాల తీజ్ పండుగను పోలి ఉంటుంది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పై పేరాలో పేర్కొన్న ఆడపిల్లలు జరుపుకునే పండుగ ఏది?
   ఎ) దీపావళి పండుగ　　బి) బోనాల పండుగ
   సి) దసరా పండుగ　　డి) బొడ్డెమ్మ పండుగ
2. బొడ్డెమ్మ పండుగ ఎన్ని రోజులు జరుపుకుంటారు ?
   ఎ) 9 రోజులు　　బి) 8 రోజులు　　సి) 7 రోజులు　　డి) 10 రోజులు
3. బొడ్డెమ్మ గద్దెను ఎట్లా చేస్తారు?
   ఎ) నల్లమన్నుతో　　బి) బంకమన్నుతో　　సి) పుట్టమన్నుతో　　డి) బురదమన్నుతో
4. బొడ్డెమ్మ పండుగ దేనిని పోలి ఉంటుంది?
   ఎ) బంజారాల తీజ్ పండుగతో　　బి) హెూళీ పండుగతో
   సి) దీపావళి పండుగతో　　డి) తొలి ఏకాదశి పండుగతో
5. పుట్టమన్ను గద్దె మీద ఏ చెట్టును పెడతారు?
   ఎ) మర్రి చెట్టు　　బి) వేప చెట్టు　　సి) వెంపలి చెట్టు　　డి) రావి చెట్టు

**సమాధానాలు**

1. డి　　2. ఎ　　3. సి　　4. ఎ　　5. సి



SCERT, TELANGANA
Downloaded from www.tsupdate.in

**6. కింది కథను చదువండి.**

**అడవిని కాపాడుకుందాం!**

ఒక అడవిలో చాలా పక్షులు, జంతువులు ఉండేవి. అవి అన్ని కలిసిమెలిసి హాయిగా జీవించేవి. అప్పుడప్పుడు కొంతమంది మనుషులు వచ్చి అడవిలోని చెట్లను కొట్టేసి/నరికేసి కట్టెలను తీసుకుపోయేవారు. రాను రాను పచ్చని అడవి, ఎడారిగా మారిపోయింది. జంతువులు పక్షులు తరిగిపోతున్న అడవిని చూశాయి. అడవి తరగడం వల్ల కలిగే నష్టాలను గురించి మాట్లాడుకున్నాయి. బాగా ఆలోచించి పక్షులు విత్తనాలు చల్లాయి. జంతువులు మొక్కలు నాటాయి. అడవి మళ్ళీ కొత్తగా చిగురించింది. పక్షులు, జంతువులు చాలా సంబురపడ్డాయి.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. అడవిలో ఏమున్నాయి?
   ఎ) జంతువులు, పక్షులు  బి) బాల బాలికలు  సి) ఇండ్లు, గుడిసెలు  డి) బండ్లు, ఓడలు
2. అడవిలో చెట్లను ఎందుకు నరికేశారు ?
   ఎ) ఆహారం కోసం  బి) ఆడుకోవడానికి  సి) కట్టెల కోసం  డి) జంతువుల కోసం
3. అడవిని నరకడం వల్ల కలిగే నష్టం ఏమిటి?
   ఎ) చల్లగా ఉంటుంది  బి) వర్షాలు కురవవు
   సి) వర్షాలు కురుస్తాయి  డి) గాలి కాలుష్యం తగ్గుతుంది.
4. చెట్లను నరకడం వల్ల అడవి ఎలా మారింది ?
   ఎ) ఎడారిగా  బి) చల్లగా  సి) నీడగా  డి) విశాలంగా
5. పక్షులు, జంతువులు సంబురపడ్డాయి. ఈ వాక్యంలో గీత గీసిన పదానికి అర్థం?
   ఎ) బాధపడటం  బి) అవమానపడటం  సి) నీరసపడటం  డి) సంతోషపడడం

**సమాధానాలు**

1. ఎ  2. సి  3. బి  4. ఎ  5. డి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

7. **కింద ఇచ్చిన సంభాషణను చదవండి.**

అడవికి రాజు సింహం. అది రోజుకు ఒక జంతువు తనకు ఆహారంగా గుహలోకి రావాలని ఆజ్ఞాపించింది.ఒక రోజు ఒక కుందేలు వంతు వచ్చింది. కుందేలు ఒక ఉపాయం ఆలోచించి గుహలోకి ఆలస్యంగా వెళ్ళింది.

సింహం: ఎందుకు ఆలస్యంగా వచ్చావు? నేనంటే భయం లేదా!

కుందేలు: దారిలో ఒక కొత్త జంతువు నన్ను అడ్డగించింది. అందుకే ఆలస్యమైంది రాజా!

సింహం: నా అడవిలో కొత్త జంతువా!

కుందేలు: అవును ప్రభూ! నేనే ఈ అడవికి రాజును అని కూడా అన్నది.

సింహం: నన్ను ఆ జంతువు వద్దకు తీసుకెళ్ళు దాని సంగతి చెబుతాను.

కుందేలు: కొత్త జంతువు ఈ బావిలోనే దాక్కుంది ప్రభూ!

సింహం: ఎవరు నువ్వు? అంటూ కోపంతో బావిలోకి తొంగి చూసి, అందులోని తన నీడను మరో సింహంలా భావించి దానిని చంపడానికి బావిలోకి దూకింది.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. సంభాషణ ఎవరి మధ్య జరిగింది
   ఎ) సింహం–ఎలుక  బి) సింహం–పులి  సి) పులి–కుందేలు  డి) సింహం–కుందేలు
2. సింహం జంతువులను గుహలోకి ఎందుకు రమ్మన్నది
   ఎ) ఆహారం కోసం  బి) ఆడుకోవడం కోసం
   సి) గొడవ పడడం కోసం  డి) నిద్రపోవడం కోసం
3. కొత్త జంతువు కనిపించిందని కుందేలు ఎందుకు చెప్పింది
   ఎ) సింహం సంతోష పడుతుందని  బి) సింహం నుంచి తప్పించుకోవడానికి
   సి) సింహం ఆడుకుంటుందని  డి) సింహానికి ఆహారం కోసం
4. కొత్త జంతువు ఎక్కడ దాక్కుందని కుందేలు చెప్పింది
   ఎ) కొలనులో  బి) చెట్టుమీద  సి) బావిలో  డి) చెరువులో
5. బావిలో ఏముందని సింహం భ్రమపడింది?
   ఎ) మొసలి  బి) మరో సింహం  సి) పులి  డి) కుందేలు

**సమాధానాలు**


1. డి  2. ఎ  3. బి  4. సి  5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**8.** కింద ఇచ్చిన చిత్రాలు చూడండి. చిత్రం కింద ఇచ్చిన వాక్యాలు చదవండి.






*Downloaded from www.tsupdate.in*

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పిట్ట పిల్ల తనకు ఏమి కావాలని మారాం చేసినది?

   ఎ) ఐస్ క్రీమ్ బి) జామ పండు సి) పతంగి డి) మిఠాయి

2. పిట్ట తల్లి ఎవరిని అడిగి బంక తెచ్చింది?

   ఎ) ఈత చెట్టు బి) తుమ్మ చెట్టు సి) సాలీడు డి) ఉల్లి గడ్డ

3) దారాలతో గూడు అల్లుకున్న జీవి ఏది?

   ఎ) పిట్ట బి) సాలీడు సి) కుందేలు డి) కోతి

4) ఏ పండుగకు పతంగులు ఎక్కువగా ఎగురవేస్తారు?

   ఎ) దీపావళి బి) బోనాలు సి) బతుకమ్మ డి) సంక్రాంతి

5) పిట్టకు ఈనెలు ఇచ్చిన చెట్టు మనకు తినడానికి ఏ పండ్లు ఇస్తుంది?

   ఎ) ఈత పండ్లు బి) తాటి ముంజలు. సి) అరటి పండ్లు డి) ఉల్లి గడ్డలు

**సమాధానాలు**

1. సి 2. బి 3. బి 4. డి 5. ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**9. కింద ఇచ్చిన పేరాను చదవండి.**

ఒలింపిక్ క్రీడలు 4 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రపంచ క్రీడా సంబరాలు. 2024 వేసవి ఒలింపిక్ క్రీడలు 2024 లో జరగబోయే అంతర్జాతీయ బహుళ–క్రీడల పోటీలు. ఇది 2024 జూలై 26 నుండి ఆగస్టు 11 వరకు జరగాల్సి ఉంది. ఫ్రాన్స్ దేశం లోని పారిస్ నగరం తో పాటు మరో 16 నగరాలలో ఈ ఒలింపిక్ క్రీడలు జరుగనున్నాయి. దాదాపు 200 లకు పైగా దేశాలు ఈ క్రీడలలో పాల్గొంటాయి. ఇప్పటి వరకు మన దేశం నుండి అభినవ్ బింద్రా మరియు నీరజ్ చోప్రా వ్యక్తిగత విభాగం లో స్వర్ణ పతకం సాధించారు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. ఒలింపిక్ క్రీడలు ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి ?
   ఎ) 4 సంవత్సరాలకు　　బి) 3 సంవత్సరాలకు
   సి) 5 సంవత్సరాలకు　　డి) 2 సంవత్సరాలకు
2. 2024 వేసవి ఒలింపిక్ క్రీడలు ఏ దేశం లో జరుగనున్నాయి ?
   ఎ) భారత్　　బి) ఫ్రాన్స్　　సి) అమెరికా　　డి) చైనా
3. 2024 ఒలింపిక్ క్రీడలు ఏ తేదీన ప్రారంభం అవుతాయి ?
   ఎ) 2024 జూన్ 26　　బి) 2024 ఆగస్టు 11
   సి) 2024 జూలై 26　　డి) 2024 మే 26
4. పారిస్ తో పాటు ఎన్ని నగరాలలో ఒలింపిక్స్ జరుగనున్నాయి?
   ఎ) 29　　బి) 31　　సి) 34　　డి) 16
5. ఇప్పటి వరకు మన దేశం నుండి ఒలింపిక్స్ లో వ్యక్తిగత స్వర్ణ పతకం ఎంత మంది సాధించారు?
   ఎ) నలుగురు　　బి) ఇద్దరు　　సి) ముగ్గురు　　డి) ఒక్కరు

**సమాధానాలు**


1. ఎ　　2. బి　　3. సి　　4. డి　　5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**10.** కింద ఇచ్చిన చిత్రాలు చూడండి. చిత్రం కింద ఇచ్చిన వాక్యాలు చదవండి.






*Downloaded from www.tsupdate.in*

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. తన దోస్తులతో చెండాట అడుతున్నది ఎవరు ?

ఎ) సోము  బి) గోపి  సి) రాము  డి) రవి

2. చెండు కోసం చెట్టు తొర్రలో చేయి పెడితే ఏమి కుట్టాయి?

ఎ) పాములు  బి) చీమలు  సి) తేళ్ళు  డి) తేనెటీగలు

3) తొర్రలో నీళ్ళు దేనితో పోశారు ?

ఎ) కుండతో  బి) జగ్గుతో  సి) సర్వతో  డి) బకెట్ తో

4) చెండును ఇంకా ఏమని పిలుస్తారు ?

ఎ) కోల  బి) బంతి  సి) చిర్ర  డి) గోళీ

5) తొర్రలో నీళ్ళు పోయడానికి కారణం ?

ఎ) చెండు మునుగుతుందని  బి) చెండు తేలుతుందని

సి) చెండు ఎగురుతుందని  డి) చెండు పేలుతుందని

**సమాధానాలు**

1. సి  2. బి  3. సి  4. బి  5. బి

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**11. కింద ఇచ్చిన పేరాను చదవండి.**

తెలంగాణ రాష్ట్రం జూన్2, 2014 రోజు ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. 10 జిల్లాలతో కూడిన మన తెలంగాణ, భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది. ఆ రోజు మనందరికి పండుగ రోజు. ప్రజలంతా సంతోషంతో ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. పటాకులు పేలుస్తూ, మిఠాయిలను పంచుకుంటూ, రంగులను చల్లుకుంటూ, ఎంతో ఉత్సాహంగా ఊరేగింపులు తీశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. తెలంగాణా రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది ?

   ఎ) జులై 2 , 2014న  బి) అక్టోబర్ 2, 2014 న

   సి) జూన్ 2, 2014న  డి) డిసెంబర్ 2 , 2014 న

2. తెలంగాణా ఏర్పడినపుడు ఎన్ని జిల్లాలు ఉండేవి ?

   ఎ) 10  బి) 9  సి) 11  డి) 13

సి) భారతదేశంలో తెలంగాణా ఎన్నవ రాష్ట్రం గా ఏర్పడింది ?

   ఎ) 33 వ  బి) 29 వ  సి) 31 వ  డి) 27 వ

4. ప్రస్తుతం మన తెలంగాణా రాష్ట్రం లో ఎన్ని జిల్లాలు ఉన్నాయి ?

   ఎ) 29  బి) 31  సి) 34  డి) 33

5. తెలంగాణ రాష్ట్రం ఏ రాష్ట్రం నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది?

   ఎ) ఆంధ్రప్రదేశ్  బి) కర్ణాటక  సి) ఒడిషా  డి) తమిళనాడు

**సమాధానాలు**

1. సి  2. ఎ  3. బి  4. డి  5. ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**12. కింద ఇచ్చిన కథను చదవండి.**

**మొక్కలు నాటుదాం**

రామాపురంలో ఉండే పావని ఎనిమిదవ తరగతి చదువుతుంది. పావనికి చిన్నప్పటి నుంచి మొక్కలు నాటడం అంటే ఇష్టం. ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, పాడైపోయిన వస్తువులు వేటినీ వదిలేది కాదు. వాటిలో మట్టి పోసి మొక్కలు నాటేది. పావనిని చుట్టుపక్కల వారంతా ఎంతో మెచ్చుకునేవారు. పావని వాళ్ళ తమ్ముడు రాజుకు అందరూ అక్కనే మెచ్చుకోవడం నచ్చేది కాదు. ఒకరోజు అక్క పెంచుకుంటున్న మొక్కల కుండీలలో కొన్నింటిని పాడు చేశాడు. ఇది గమనించిన పావని, మొక్కల యొక్క ఉపయోగాలను తమ్ముడికి వివరించింది. ఇద్దరం కలిసి మన ఇంటిని మొక్కలతో నింపుదాం అని చెప్పింది. అప్పటినుండి తమ్ముడు రాజు కూడా మొక్కలను పెంచడం మొదలుపెట్టాడు.

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పావని వాళ్ళ ఊరు ఏది?

   ఎ) రాజాపురం  బి) రామాపురం  సి) రంగాపురం  డి) గంగాపురం

2. పావనిని ఎందుకు మెచ్చుకునేవారు?

   ఎ) మొక్కలు పెంచుతుందని  బి) జంతువులు పెంచుతుందని

   సి) పువ్వులు అల్లుతుందని  డి) పండ్లు తింటుందని

3. రాజు కుండీలను ఎందుకు పాడు చేశాడు?

   ఎ) ఇష్టంతో  బి) అసూయతో  సి) విసుగుతో  డి) దయతో

4. పావని వేటితో ఇంటిని నింపుదాం అన్నది?

   ఎ) పక్షులతో  బి) మొక్కలతో  సి) జంతువులతో  డి) ఆకులతో

5. రాజు మొక్కలను పెంచడం.........................

   ఎ) మొదలుపెట్టాడు  బి) వీలు కాదన్నాడు  సి) వద్దన్నాడు  డి) మానివేశాడు

**సమాధానాలు**

1. బి  2. ఎ)  3. బి  4. బి  5 ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**L312**: Reads printed scripts on the classroom walls, poems, posters, charts etc.

**అభ్యసన ఫలితం కోడ్ 312**: తరగతి గది గోడలపై ప్రదర్శించబడిన అంశాలను చదవగలుగుతారు. (పద్యాలు, పోస్టర్‌లు, చార్టులు మొదలగునవి)

**13. కింద ఇచ్చిన పోస్టర్ చూడండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పై క్యాలెండర్ ఏ నెలకు సంబంధించినది ?

   ఎ) మే 2024    బి) జనవరి 2024    సి) మార్చ్ 2024    డి) ఏప్రిల్ 2024

2. పై క్యాలెండర్‌లో ఎన్ని అదివారాలు ఉన్నవి ?

   ఎ) 5    బి) 3    సి) 4    డి)6

3. పై క్యాలెండర్ లో మొదటి శుక్రవారం ఏ తేదీన వచ్చింది ?

   ఎ) 5న    బి) 8న    సి) 4న    డి) 6న



Downloaded from www.tsupdate.in

4. 9వ తేదీన ఏ పండుగ వచ్చింది ?

ఎ) ఏకాదశి  బి) శ్రీరామనవమి  సి) ఉగాది  డి) సంక్రాంతి

5. క్యాలెండర్ లో పౌర్ణమి తిథి ఎన్ని సార్లు వచ్చింది ?

ఎ) ఒకసారి  బి) రెండు సార్లు  సి) అసలు రాలేదు  డి) మూడు సార్లు

**సమాధానాలు**

1. డి  2. సి  3. ఎ  4. సి  5. ఎ

**14. కింద ఇచ్చిన పట్టిక చదువండి.**

| పండుగ పేరు | ప్రత్యేకత |
|---|---|
| దసరా | జమ్మి చెట్టును పూజించడం |
| దీపావళి | లక్ష్మీ పూజ, పటాకులు కాల్చడం |
| రంజాన్ | ఉపవాస దీక్ష చేపట్టడం |
| క్రిస్టమస్ | ప్రార్థన చేయడం |

1. పై పట్టికలో వేటి గురించి ఇవ్వడం జరిగింది ?

ఎ) దేవుళ్ళ గురించి  బి) జాతరల గురించి  సి) పండుగల గురించి  డి) గుళ్ళ గురించి

2. దసరా పండుగ యొక్క ప్రత్యేకత ఏమిటి ?

ఎ) ప్రార్థన చేయడం  బి) ఉపవాస దీక్ష చేపట్టటం

సి) జమ్మి చెట్టును పూజించడం  డి) లక్ష్మీ పూజ చేయడం

3. దీపావళి రోజు ఏం చేస్తారు ?

ఎ) జమ్మి చెట్టు పూజ  బి) పటాకులు కాల్చడం  సి) ప్రార్థనలు  డి) ఉపవాస దీక్షలు

4. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఎవరు చేస్తారు ?

ఎ) ముస్లింలు  బి) హిందువులు  సి) క్రైస్తవులు  డి) సిక్కులు

5. క్రైస్తవుల పండుగ ఏది ?

ఎ) క్రిస్టమస్  బి) దసరా  సి) రంజాన్  డి) దీపావళి

**సమాధానాలు**

1. సి  2. సి  3. బి  4. డి  5. ఎ



SCERT TELANGANA
Downloaded from www.tsupdate.in

**15.** **కింద ఇచ్చిన చిత్రం చూడండి.**



**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. చిత్రంలోని వ్యక్తి దుకాణదారునికి ఏమి ఇస్తున్నాడు?

   ఎ) డబ్బులు　　బి) కాగితాలు　　సి) కవర్　　డి) శుభలేఖ

2. అక్కడ మహిళ ఏమి కొంటున్నది ?

   ఎ) బియ్యం　　బి) బజ్జీలు　　సి) కంది పప్పు　　డి) బట్టలు

3. చిత్రంలో ఎన్ని దుకాణాలు కనిపిస్తున్నవి?

   ఎ) 2　　బి) 3　　సి) 1　　డి) 4

4. బొమ్మలో కిరాణా కొట్టు వద్ద ఉన్న పాప చేతిలో ఏముంది ?

   ఎ) రుమాలు　　బి) డబ్బా　　సి) సంచి　　డి) పువ్వులు

5. కిందివాటిలో కిరాణా దుకాణంలో దొరికేది ?

   ఎ) టివి　　బి) బియ్యం　　సి) బట్టలు　　డి) చెప్పులు


**సమాధానాలు**

1. ఎ　　2. డి　　3. ఎ　　4. సి　　5. బి



Downloaded from www.tsupdate.in

**16. కింద ఇచ్చిన పోస్టర్ చూడండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. కింది వాటిలో ఏ తేదీన వెళితే ఎగ్జిబిషన్ ఉండదు?

   ఎ) మే 1 బి) మే 12 సి) జూన్ 11 డి) జూన్ 12

2. ఎగ్జిబిషన్ ఏ రోజున ప్రారంభమవుతుంది ?

   ఎ) మే 1 బి) జూన్ 11 సి) జులై 1 డి) జులై 11

3. ఎగ్జిబిషన్ ఎక్కడ జరుగుతుంది ?

   ఎ) ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం బి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం

   సి) ప్రైవేట్ జూనియర్ కళాశాల మైదానం డి) ప్రైవేట్ డిగ్రీ కళాశాల మైదానం

4. ఎగ్జిబిషన్ ఏ నగరం లో జరుగుతున్నది ?

   ఎ) ఇల్లందు బి) ఖమ్మం సి) వరంగల్ డి) హైదరాబాద్

5. ఏ సెలవులలో ఎగ్జిబిషన్ జరుగుతున్నది ?

   ఎ) దసరా సెలవులు బి) సంక్రాంతి సెలవులు

   సి) వేసవి సెలవులు డి) ఏ సెలవులు కావు

**సమాధానాలు**

1. డి 2. ఎ 3. బి 4. బి 5. సి

SCERT, TEL



Downloaded from www.tsupdate.in

**17. కింద ఇచ్చిన పద్యం చదువండి.**

**పద్యం**

నీవే తల్లివి తండ్రివి
నీవే నా తోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా!

**- కృష్ణశతకం**

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పై పద్యం ఏ శతకంలోనిది?
   ఎ) వేమన బి) కృష్ణ సి) భాస్కర డి) సుమతి
2. 'సఖుడు' అనే పదానికి అర్థం?
   ఎ) శత్రువు బి) గురువు సి) స్నేహితుడు డి) దేవుడు
3. పద్యంలో తల్లిదండ్రులుగా ఎవరిని అన్నారు?
   ఎ) రాముడిని బి) గురువును సి) కృష్ణుడిని డి) స్నేహితుడిని
4. నీవే నా పతియుగతియు ...................... ఖాళీలో సరైన పదాన్ని నింపండి.
   ఎ) తల్లివి తండ్రివి బి) నిజముగ రామా
   సి) నిజముగ కృష్ణా ! డి) నీవే సఖుడౌ
5. 'నిజము' పదానికి వ్యతిరేక పదం ఏది?
   ఎ) అబద్ధము బి) అవును సి) కాదు డి) సరైన

**సమాధానాలు**

1. బి 2. సి 3. సి 4. సి 5. ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**18. కింద ఇచ్చిన పోస్టర్ చూడండి.**




**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. ఎవరి కోసం శిక్షణాశిబిరం పెట్టారు?
   ఎ) పిల్లల కోసం  బి) పెద్దల కోసం  సి) వృద్ధుల కోసం  డి) మహిళల కోసం
2. ఈ శిక్షణాశిబిరం ఏ రోజున మొదలవుతుంది ?
   ఎ) మే 1  బి) జూన్ 11  సి) జులై 1  డి) జులై 11
3. శిబిరంలో కింది వాటిలో నేర్పించని అంశం ఏది ?
   ఎ) వీణ  బి) డ్రాయింగ్  సి) క్రికెట్  డి) మ్యూజిక్
4. ఈ శిబిరం ఏ పట్టణంలో జరుగుతున్నది ?
   ఎ) ఇల్లందు  బి) ఖమ్మం  సి) వరంగల్  డి) హన్మకొండ
5. ఏ సెలవులలో ఈ శిక్షణాశిబిరం జరుగుతున్నది ?
   ఎ) దసరా సెలవులు  బి) సంక్రాంతి సెలవులు
   సి) వేసవి కాలం సెలవులు  డి) ఏ సెలవులు కావు

**సమాధానాలు**

1. ఎ  2. ఎ  3. సి  4. డి  5. సి



SCERT TELANGANA
Downloaded from www.tsupdate.in

**19. కింద ఇచ్చిన గేయం చదవండి.**

గులాబి పువ్వు చెప్పింది
పువ్వుల రాణిని నేనని!
బంతి పువ్వు చెప్పింది
బంగరు రంగు నాదని!
చామంతి పువ్వు చెప్పింది
చలికాలంలో పూస్తానని!
మల్లెపువ్వు చెప్పింది
మండుటెండలో వస్తానని!
అన్ని పువ్వులు అన్నాయి
కమ్మని తేనెను ఇస్తామని!

**కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పువ్వుల రాణి ఎవరు?
   ఎ) మల్లె  బి) గులాబి  సి) బంతి  డి) చామంతి
2. బంగారు రంగు నాదని ఎవరన్నారు?
   ఎ) గులాబి పువ్వు  బి) మల్లె పువ్వు  సి) బంతి పువ్వు  డి) చామంతి పువ్వు
3. మల్లెపువ్వు ఎప్పుడు వస్తానని చెప్పింది?
   ఎ) ఎండాకాలం  బి) వానాకాలం  సి) శరత్ కాలం  డి) చలికాలం
4. పూల నుంచి మనకు లభించే తీయని పదార్థం ఏది?
   ఎ) తేనె  బి) చక్కెర  సి) బెల్లం  డి) అమృతం
5. 'కమ్మని తేనెను ఇస్తామని' వాక్యంలో 'కమ్మని' పదానికి అర్థం?
   ఎ) తీయనైన  బి) కారమైన  సి) చేదైన  డి) పుల్లనైన

**సమాధానాలు**

1. బి  2. సి  3. ఎ  4. ఎ  5. ఎ

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in

**20. కింద ఇచ్చిన చిత్రం చూడండి.**



**ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానానికి వృత్తం చుట్టండి.**

1. పై బొమ్మ లో గుడి ఎక్కడ ఉంది?

    ఎ) గుట్ట మీద    బి) గుట్ట కింద    సి) ఊరి మధ్యలో    డి) చెట్టుకింద

2. బొమ్మలో వాళ్ళు ఏ వాయిద్యం వాయిస్తున్నారు?

    ఎ) తబల    బి) కంజర    సి) డప్పు    డి) సన్నాయి

3. బొమ్మలో అతను తాడుతో కట్టి పట్టుకున్న జంతువు ఏది?

    ఎ) మేక    బి) గొర్రె    సి) కుక్క    డి) జింక

4. బొమ్మలో జరుగుతున్న పండుగ పేరేమి ?

    ఎ) బతుకమ్మ    బి) సంక్రాంతి    సి) ఉగాది    డి) బోనాలు

5. మన రాష్ట్రంలో మహిళలు సామూహికంగా జరుపుకునే పండుగ ఏది ?

    ఎ) బతుకమ్మ    బి) తొలి ఏకాదశి    సి) ఉగాది    డి) దీపావళి

**సమాధానాలు**

1\. ఎ    2. సి    3. బి    4. డి    5. ఎ

SCERT, TELANGANA



*Downloaded from www.tsupdate.in*

# DEVELOPMENT TEAM

**శ్రీ జి. రమేష్,** సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్

**ప్రొఫెసర్. తహసీన్ సుల్తానా,** పాఠ్యప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**డా॥. ఉప్పల పద్మ,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**యాసిన్ ముహమ్మద్** స్కూల్ అసిస్టెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్

**పసుల ప్రతాప్,** స్కూల్ అసిస్టెంట్, తెలుగు, జి.ప.ఉ.పాఠశాల, సోనాల, ఆదిలాబాద్ జిల్లా

**బి. ప్రసన్న కుమార్,** ఎస్.జి.టి., మం.ప.ప్రా.పా., ఇస్రానాయక్ తాండ, శంకరంపేట్, మెదక్

**అల్లి ప్రవీణ్ కుమార్,** ఎస్.జి.టి., మం.ప.ప్రా.పా., మల్లారం, ఖమ్మం

**యస్. సంగీత,** ఎస్.జి.టి., యుపిఎస్ చిన్న బెల్లాల్, నిర్మల్

SCERT, TELANGANA



Downloaded from www.tsupdate.in